క్లుప్తంగా

స్త్రీ టీ స్టాల్ పరిశీలన

బోనకల్: మండల కేంద్రంలోని స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఏర్పాటు చేసిన స్త్రీ టీస్టాల్‌ను మంగళవారం డీపీఎం శ్రీనివాసరావు, తహసీల్దార్ పున్నంచందర్, ఎంపీడీఓ రమాదేవి, ఏపీఎం సురేందర్‌బాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు రేఖ పరిశీలించారు. స్టాల్ నిర్వహణ వివరాలు తెలుసుకున్నారు.

పోలింగ్ బూత్‌లో ఏర్పాట్లు

బోనకల్: టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ బుధవారం జరగనుండగా స్థానిక ఉన్నత పాఠశాలలోని పోలింగ్ స్టేషన్‌ను తహసీల్దార్ పున్నం చందర్, ఎంఈఓ దామాల పుల్లయ్య మంగళవారం పరిశీలించారు. ఏర్లాపై పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు.

అదనపు బ్రేకర్ ప్రారంభం

చింతకాని: మండలంలోని కొదుమూరు సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన అదనపు బ్రేకర్‌ను డీఈ నంబూరి రామారావు మంగళవారం ప్రారంభించారు. ఎంఆర్‌టీ డీఈ భద్రుపవర్, ఏడీఈలు రమేష్, తిలక్, ఏఈలు చావా శ్రీధర్, ఉమామహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు కృషి

తల్లాడ: మండలాన్ని క్షయ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వైద్యాధికారి ఐ.రత్న మనోహర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ తెలిపారు. రామచంద్రాపురంలో మంగళవారం అవగాహన కల్పించగా వారు మాట్లాడారు. సూపర్‌వైజర్ సురేష్, ల్యాబ్ సూపర్‌వైజర్ సంజీవ్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

టీసీసీ మహిళా కమిటీ

తల్లాడ: తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ తల్లాడ మండల మహిళా అధ్యక్షురాలిగా దగ్గుపాటి దేవమ్మను మంగళవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా పి.బేబమ్మ, కార్యదర్శిగా సంఘసాని సునీత, కోశాధికారిగా గుంటి ప్రమీల, కోఆర్డినేటర్‌గా గొల్లమందల పద్మ, సలహాదారులుగా గొల్లమందల దేవకరుణను ఎన్నికయ్యారని సుదర్శన్, గుంటి బాబురావు, ఆనందరావు, ప్రకాశం, దానియేలు తెలిపారు.

ఉద్యోగ విరమణ సత్కారం

సత్తుపల్లిరూరల్: సింగరేణిలో ప్రమాద రహితంగా హెడ్ ఓవర్‌మెన్‌గా ఫణి ప్రభాత్ సేవలందించారని పలువురు కొనియాడారు. ఉద్యోగ విరమణ చేయనున్న ఆయనను సన్మానించగా పీఓ నర్సింహారావుతో పాటు రామకృష్ణ, వీరప్రసాద్, సందీప్, బాబు, కిషోర్, బాలాజీ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

ముదిగొండ: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఖమ్మం రూరల్ సీడీపీఓ కమలప్రియ అన్నారు. మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు మంగళవారం అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద అన్నదానం



మధిర: మండలంలోని ఆత్కూరులో ఆంజనేయస్వామి ఆలయం వద్ద మల్లాది నిశాంత్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా పేదలకు మంగళవారం అన్నదానం చేశారు. మాజీ కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత మాట్లాడగా కమిటీ సభ్యులు వెలగపూడి హన్మంతరావు, డాలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లిటౌన్: స్థానిక ఆంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, బొంతు కృష్ణారావు, ఉమ, ఈకల్పు శంకర్రావు, వరలక్ష్మి, నడిపల్లి సూర్యనారాయణ, సోమవరపు రాజు ఆధ్వర్యాన అన్నదానం చేయగా ఎస్.ప్రసాద్, వి.పవన్, కె.రజిని, సామ్రాజ్యం పాల్గొన్నారు.

చివరిరోజు విస్తృత ప్రచారం

మధిర/ఎర్రుపాలెం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన పులి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ మధిర, ఎర్రుపాలెం మండలాల్లో మంగళవారం నాయకులు విస్తృత ప్రచారం చేశారు. పార్టీ నాయకుడు కృష్ణారెడ్డి, ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు నూతక్కి నర్సింహారావు తదితరులు పలు పాఠశాలలు, కళాశాలలను సందర్శించి సరోత్తమ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు వెంకటేశ్వరరావు, నరసింహ, అంజనేయ కృష్ణ, ఏలూరు నాగేశ్వరరావు, చిలివేరు సాంబశివరావు, శివరాజు సుమంత్, పాపట్ల రమేష్, గడ్డం శ్రీహరి, మర్సకట్ల స్వర్ణాకర్, దేవరకొండ కోటేశ్వరరావు, కత్తి రవి పాల్గొన్నారు.

● **సత్తుపల్లి/పెనుబల్లి :** టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 23 సంఘాలు బలర్చిన పింగళి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలని తద్వారా ఉపాధ్యాయల సమస్యలు పరిష్కారమవుతాయని పీఆర్టీయూ రాష్ట్ర నాయకుడు చిత్తలూరి ప్రసాద్ తెలిపారు. సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లో మంగళవారం ఆయన పలువురు ఉపాధ్యాయులను కలిసి ప్రచారం చేశారు. ఈకార్యక్రమాల్లో కేశవరెడ్డి, మల్లయ్య, అబ్రహం, బజ్జూరి సత్యనారాయణ, సురేష్, మహేష్, మైలమాల అబ్రహం, మల్లయ్య, టీ.వీ.రామారావు, తదితరులు పాల్గొన్నారు .



ఎర్రుపాలెం : సరోత్తంరెడ్డి తరఫున ప్రచారంలో పాల్గొన్న నాయకులు



పెనుబల్లి : శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్న ప్రసాద్, నాయకులు

జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్

వైరా: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వైరా మండలం స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ మంగళవారం పరిశీలించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించాలని, ప్రత్యేక స్థలాలు కేటాయించాలని, రహదారులపై దుమ్ము లేవకుండా క్యూరింగ్ చేయాలని తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, నాయకలు యడ్లపల్లి వీరయ్య చౌదరి, దొడ్డా పుల్లయ్య, పమ్మి అశోక్, మధు, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రత్యేక మార్గాలు.. పార్కింగ్ స్థలాలు

స్నానాల లక్ష్మీపురంలో మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తుల ట్రాఫిక్ నియమాలు పాటించాలని వైరా సీఐ నునావత్ సాగర్ సూచించారు. ఈమేరకు రావాల్సిన మార్గాలు, పార్కింగ్ స్థలాలపై ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాగా, ఎం ఏ.రహమాన్ నేతృత్వాన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీఐ చెప్పారు. ఇద్దరు సీఐలు, తొమ్మిది మంది ఎస్ఐలు, 110 మంది సిబ్బందితో బందోబస్తు ఉంటుందని, భక్తులు కూడా విలువైన ఆభరణాలు, నగదు తీసుకురావొద్దని సూచించారు.

జాతరకు సర్వం సిద్ధం

వైరారూరల్: స్నానాల లక్ష్మీపురంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం నుండి మూడు రోజుల పాటు జరగనున్న మహాశివరాత్రి జాతర వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయానికి రంగులు వేసి విద్యుత్ లైట్ల అలంకారణతో ముస్తాబు చేశారు. ఆలయ సమీపాన వైరా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు నీరు విడుదల చేశారు. కాగా, జాతరతోపాటు వేసవి దృష్ట్యా గ్రామంలో 25కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించగా డీఈ బండి శ్రీనివాసరావు, ఏడీఏ పి.కిరణ్‌కుమార్, ఏఈలు పి.సుందర్‌కుమార్, పి.వెంకటసాయి, సిబ్బంది పి.కృష్ణయ్య, బి.వీరభద్రం పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

వేంసూరు: కొత్తగూడెంలో నిర్వహించిన కరాటే పోటీల్లో మండల విద్యార్థులు ప్రతిభ చాటారు. చౌడవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు కావ్యశ్రీ., జ్యోత్స్న ప్రియ బంగారు, వెండి పతకాలు సాధించారు. ఈ మేరకు విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందించారు.

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా..

● ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

సత్తుపల్లి/సత్తుపల్లిరూరల్/కొణిజర్ల/వేంసూరు: సింగరేణి ఓసీ వద్ద ఏర్పాటుచేసిన సైలో బంకర్ కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న కిష్టారం అంబేద్కర్‌నగర్ కాలనీవాసుల సమస్యలను జిల్లా మంత్రులతో చర్చించి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి తెలిపారు. కిష్టారంలో అంబేద్కనగర్‌వాసుల దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గంగారం మాజీ సర్పంచ్ రాచమళ్ల కృష్ణమూర్తి కుటుంబాన్ని ఎంపీ పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మారోజు శ్రీను, నాగేశ్వరరావు, పాలకుర్తి రాజు, ప్రభుదాసు, ప్రభాకర్, నాగరత్నం, నాగమణి, అరుణ, జాన్‌బీ, ఏసమ్మ, ప్రవీణ్, నాగేంద్ర, మట్టా ప్రసాద్, నాని తదితరులు పాల్గొన్నారు. కాగా, కొణిజర్ల ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ నాయకుడు కొనకంచి మోష తల్లి రోజానమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటం వద్ద ఎంపీ నివాళులర్పించారు. అంతకు మందు మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు ఇంట్లో ఎంపీని పలువురు సన్మానించారు. మార్క్‌ఫెడ్ మాజీ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె నారాయణరావు, సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్‌తో పాటు కోసూరి శ్రీనివాసరావు, రాయల పుల్లయ్య, సూతకాని జైపాల్, పరికపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు. వేంసూరు మండలంలోని పలువురు నూతన దంపతులను ఎంపీ రఘురాంరెడ్డి, ఐడీసీ చైర్మన్ విజయ్‌బాబు ఆశీర్వదించడంతో పాటు పలువురి కుటుంబాలను పరామర్శించారు. నాయకులు గొర్ల వెంకటప్పరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రావి సత్యనారాయణ, బండి శ్రీనివాసరెడ్డి, కొప్పుల వెంకటేశ్వరరెడ్డి, బూరుగు రవి, కట్టా అశోక్, బండి లక్ష్మరెడ్డి, రాధాకృష్ణ నాయకులు ఉన్నారు.



సత్తుపల్లి : రాచమళ్ల కృష్ణమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ రఘురాంరెడ్డి

'స్థానిక' ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలి

బోనకల్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అత్యధిక సీట్లు గెలిచేలా శ్రేణులు సిద్ధం కావాలని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సూచించారు. సీపీఐ మండల సమితి సమావేశం జక్కుల రామారావు అధ్యక్షతన బోనకల్‌లో మంగళవారం జరగగా ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు ఉద్యమంలో బోనకల్‌కు ప్రత్యేక స్థానం ఉన్నందున స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిచేలా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని తెలిపారు. ఈ సమావేశంలోనాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు, తూము రోషన్‌కుమార్, ఆకెన పవన్ పాల్గొన్నారు.

సృజనాత్మకత అవసరం

వేంసూరు: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నూతన ఆవిష్కరణల ద్వారా సృజనాత్మక ఆలోచనలు పెంపొందించుకోవాలని వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ దేశిరెడ్డి నాగేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని మొద్దులగూడెం వివేకానంద విద్యాలయంలో మంగళవారం జరిగిన సైన్స్ ఎక్స్‌పోలో విద్యార్థులు పలు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వారిని అభినందించగా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సాయిస్ఫూర్తి'తో ఎస్ఆర్ యూనివర్సిటీ ఎంఓయూ

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలతో హనుమకొండలోని ఎస్ఆర్ యూనివర్సిటీకి అవగాహన ఒప్పందం(ఎంఓయూ) కుదిరిందని ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషరత్నకుమారి తెలిపారు. ఈమేరకు యూనివర్సిటీ బాధ్యులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ షేక్ మహ్మద్‌తో మంగళవారం కళాశాలలో ఎంఓయూ పత్రాలు మార్చుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, విభాగాధిపతులు యాకూబ్, శేఖర్‌బాబు, వీరన్న, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ స్థాయి టాలెంట్ టెస్ట్

వేంసూరు: వేంసూరు మండలంలోని అడసర్లపాడు కాంప్లెక్స్ పరిధి 13 పాఠశాలల విద్యార్థులకు మంగళవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా బీరపల్లి ప్రాథమిక పాఠశాల, బీరపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, కేజీ మల్లెల పాఠశాల విద్యార్థులు వరుసగా మూడు స్థానాల్లో నిలిచారని ఎంఈఓ సీహెచ్.వెంకటేశ్వరరావు తెలిపారు. కాంప్లెక్స్ హెచ్ఎం శీలం శ్రీనివాసరావుతో పాటు మహేశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

చింతకాని: మండలంలోని చిన్నమండవ మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు మంగళవారం సీజ్ చేశారు. జగన్నాధపురం గ్రామ సమీపాన చేపట్టిన తనిఖీల్లో వీటిని గుర్తించినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

గురుకులంలో 'బేటీ బచావో - బేటీ పడావో'

కల్లూరు: కల్లూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో మంగళవారం బేటీ బచావో–భేటీ పడావో ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త ఎస్‌డీ.సమ్రీన్ బాలికలకు బొమ్మల ద్వారా గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌తో పాటు బాల్య వివాహాలతో ఎదురయ్యే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, అధ్యాపకులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

కల్లూరు: మండల పరిధిలోని కొర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకురాలు గుర్రం సునీత అందజేసిన రూ.10 వేల విలువైన దుస్తులను హెచ్ఎం అమర్లపూడి చక్రవర్తి విద్యార్థినులకు సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, కృష్ణబాబు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్చి బోర్డు ఏర్పాటుకు సహకరించాలి

వైరా: ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేసి మిర్చి రైతులకు కనీస మద్దతు ధర కలిపించేందుకు సహకరించాలని కోరుతూ అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో వైరా నియోజకవర్గంలోనే మిర్చి అధికంగా సాగు చేస్తున్నారని, ప్రస్తుతం మార్కెట్‌లో పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. అంతర్జాతీయ ఎగుమతులపై రైతులకు సరైన అవగాహన లేకపోవడం, వైరస్‌లు, తెగుళ్లు, వాతావరణ పరిస్థితుల వల్ల, ఎరువులు, పురుగుమందుల ధరలపై నియంత్రణ లేకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతు రాంబాబు, చింతనిప్పు చలపతిరావు, శీలం వెంకటనర్సిరెడ్డి, ఎస్‌కె.ఖాసీమ్, గిరి, అశోక్, నాగేశ్వరరావు, పురుషోత్తం, మధు, రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ నరసింహారావు, నాగేశ్వరరావు, అశోక్, వీరయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం

కల్లూరు: కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కుతుంబాక శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీవ్యాల్, డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పసుమర్తి చందర్‌రావు మాట్లాడారు. విద్యార్థులకు ఐదేళ్ల పాటు భోజనం అందించేందుకు శ్రీవ్యాల్ ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డి.భాస్కర్‌రావు, వి.రామారావు, నల్లగట్ల కిషోర్, దారా రంగా, అధ్యాపకులు షకీలా భాను, కె.శ్రీనివాసరావు, కిరణ్‌కుమార్, వీరభద్రం, ప్రసన్న, జ్యోతి, పుల్లారావు, శ్రీరాములు, నాగేశ్వరరావు, నాగమణి, బాలకృష్ణ పాల్గొన్నారు.

భరత్ విద్యాసంస్థల్లో...

మధిర: మధిరలోని భరత్ విద్యాసంస్థల 33వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, డైరెక్టర్ శీలం విద్యాలత అధ్యక్షత వహించగా ఎంఈఓ వై.ప్రభాకర్, సీఐ మధు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈమేరకు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, పలు పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు టీ.వీ.రెడ్డి, కర్నాటి రామారావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సత్తుపల్లి జూనియర్ కళాశాలలో...

సత్తుపల్లిటౌన్: క్రమ శిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.భాగ్యలక్ష్మి అన్నారు. కళాశాలలో మంగళవారం జరిగిన ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు ప్రమీల, లలిత, వనజారాణి, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, వెంకటేశ్వరరావు, జబీనా, సంధ్యారాణి, సీత, ప్రియాంక, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్, కబడ్డీ పోటీలు ప్రారంభం

కారేపల్లి: మహా శివరాత్రి సందర్భంగా కారేపల్లి బీసీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో మినీ క్రికెట్ టోర్నీ, కబడ్డీ పోటీలను మంగళవారం ప్రారంభించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీవీరప్రతాప్ తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం బహుమతులు అందిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో టోనీ వీరప్రతాప్, వెంకన్న, వెంకటేశ్వర్లు, చింతల కృష్ణ, విలియం కేరి, నరేష్, ఆర్.రమేష్, చింతల సంపత్, శ్రీను, నాగరాజు, దుర్గాప్రసాద్, జాన్‌వెస్లీ, తులసీరామ్, జి.సంపత్, యాకూబ్, వెంకటేష్ పాల్గొన్నారు.

నీలాద్రీశ్వరాలయంలో పూజలు

పెనుబల్లి: మండలంలోని నీలాద్రీశ్వరాలయంలో మంగళవారం కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ ప్రత్యేక పూజలు చేశారు. మహా శివరాత్రి సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈఓ పి.వెంకటరమణ, సభ్యులు చీకటి చిన్న నర్సింహారావు, కరీముల్లా తదితరులు ఉన్నారు.

నివాళి అర్పించిన డిప్యూటీ సీఎం

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మట్టూరి వీరయ్య భార్య కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివాళులర్పించారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, గుగులోతు రాము, నారాయణరావు, రోశయ్య, పుచ్చకాయల వీరభద్రం, మట్టూరి కృష్ణారావు, బుజ్జి, పమ్మి అశోక్, నాగేశ్వరరావు, మాధవరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

మధిర: మధిరలోని వైరా నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ మత్యుంజయ స్వామి ఆలయంలో మంగళవారం మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనుండగా, బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు మృత్యుంజయ స్వామి కల్యాణం జరుగుతుంది. ఈమేరకు ఏర్పాట్లను తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఈఓ జగన్ మోహన్ రావు, సీఐ మధు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఆలయం పరిసరాల్లో చలువ పందిళ్లు వేయగా, భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు ప్రత్యేక పైప్‌లైన్లు, స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు.

బనిగండ్లపాడులో...

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడులో బుధవారం నుండి మూడు రోజుల పాటు మహాశివరాత్రి వేడుకలు జరగనున్నాయి. శివరాత్రి సందర్భంగా శ్రీదుర్గామల్లేశ్వర స్వామివారి ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఆలయ ప్రాంగణంలోని కోనేరును భక్తుల స్నానాల కోసం సిద్ధం చేశారు. ఏర్పాట్లను ఆలయ చైర్మన్ పెద్దమళ్ల మోహన్ రావు, వైస్ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి పర్యవేక్షిస్తున్నారు. కాగా, మహాశివరాత్రి సందర్భంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల స్థాయి కబడ్డీపోటీలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పెద్దమళ్ల మోహన్‌రావు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి ఆరు స్థానాల్లో నిలిచే జట్లకు రూ.25వేలు మొదలు రూ.6వేల వరకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.



సత్తుపల్లిటౌన్: విద్యుత్ దీపాలతో వెంగళరావునగర్ శివాలయం

సత్తుపల్లి మండలంలో..

సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి మండలం, పట్టణంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని వెంగళరావునగర్ శివాలయం, గుడిపాడు శివాలయం, బుగ్గపాడు, తుంబూరు, కాకర్లపల్లి, గంగారం, సదాశివునిపేట శివాలయాలు విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.

■ **తల్లాడ:** తల్లాడలోని కాకతీయుల కాలం నాటి రామలింగేశ్వర ఆలయం మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. 450ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో శ్రీరాముడు అడుగిడినట్టుగా చెబుతారు. స్నానాల లక్ష్మీపురం నుంచి భద్రాచలం వెళ్తూ సీతారాములు ఇక్కడ ఆగి శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశారని ప్రాచుర్యంలో ఉంది. ఈ ఆలయంతో పాటు తల్లాడలోని రామలింగేశ్వర స్వామి ఆలయం, అంజనాపురం, నూతనకల్, పినపాకల్లోని శివాలయాల్లో కూడా ప్రత్యేక పూజకు ఏర్పాట్లు చేశారు. కాగా, ఆలయాల్లో బుధవారం తెల్లవారుజామున 3గంటల నుంచి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, రాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.

■ **చింతకాని:** మండలంలోని పలు గ్రామాల్లో శివాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. వందనంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం, నేరడలోని భ్రమరాంబ సమేత శ్రీ రామలింగేశ్వరరస్వామి, పందిళ్లపల్లిలోని శ్రీ గంగా గౌరీ సమేత రామలింగేశ్వరస్వామి, కొదుమూరులోని శ్రీ రామలింగేశ్వరస్వామి, పాతర్లపాడు, నాగులవంచ, నాగిలిగొండ గ్రామాల్లోని శివాలయాల్లో చలువపందిళ్లు, ఇతర ఏర్పాట్లు చేశారు. కాగా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై షేక్ నాగుల్‌మీరా తెలిపారు.

■ **ముదిగొండ:** మండలంలోని శివాలయాలన్నీ మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబయ్యాయి. వల్లాపురంలోని మల్లికార్జునస్వామి దేవాలయంలో మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాలకు ముదిగొండ మండలంతో పాటు నేలకొండపల్లి, చింతకాని మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో జాతరకు తరలి వస్తారు. అమ్మపేట, వల్లాపురం శివాలయాలు విద్యుత్ దీపాలతో, రంగులతో కళకళలాడుతున్నాయి.

■ **కొణిజర్ల:** కొణిజర్లలోని పర్వత వర్ధినీ సమేత మహాదేవలింగేశ్వర స్వామి దేవాలయం, తనికెళ్లలోని శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయం, పల్లిపాడులో శంభులింగేశ్వర స్వామి దేవాలయం, రెడ్డిగూడెంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయాల వద్ద మహాశివరాత్రి పూజలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పల్లిపాడులోని శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి శ్రీచక్రధారుడిగా దర్శనమిస్తారు. కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ దేవాలయంలో స్వామి వారు పానవట్టంపై కాకుండా లింగాకారం కింద శ్రీచక్రం దర్శనమిస్తుంది. ఈ ఆలయంలో కమిటీ ఆధ్వర్యన ఆన్నదానానికి ఏర్పాట్లుచేస్తున్నారు.

■ **కారేపల్లి:** మహాశివరాత్రి సందర్భంగా కారేపల్లి మండలం బుగ్గవాగు ఒడ్డున కొలువుదీరిన శ్రీకోటిలింగాల దేవాలయంలో జాతరకు అంతా సిద్ధం చేశారు. ఆదివాసీల ఆధ్వర్యాన జరిగే ఈ జాతరలో కోటిలింగాల స్వామిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు రానున్నందున ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.